క్లుప్తంగా

ఎంపీడీఓగా ఉదయశ్రీ



కేసముద్రం: కేసముద్రం ఎంపీడీఓగా ఉదయశ్రీ శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. గార్ల మండలం ఎంపీడీఓ ఆఫీస్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఆమె, ప్రమోషన్‌పై ఎంపీడీఓగా కేసముద్రానికి వచ్చారు.

ఎంపీడీఓగా నర్సింగరావు



తొర్రూరు: తొరూరు ఎంపీడీఓగా నర్సింగరావు నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ సిలార్ సాహెబ్ ఖమ్మంకు బదిలీపై వెళ్లారు. శుక్రవారం నర్సింగరావు బాధ్యతలు స్వీకరించారు.

తడిసి ముద్దయ్యాయి..



కురవి: మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం వైద్య సిబ్బంది తెరిచారు. సిబ్బంది వచ్చి కేంద్రం తాళం తీసి చూసే సరికి కేంద్రంలోని రికార్డులు, చికిత్సలు పొందే వారి వివరాలతో కూడిన పేపర్లు, ఇతర కాగితాలు మొత్తం పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. వాటిని బయట ఆరబెట్టారు.

పూర్వ విద్యార్థుల చేయూత



గార్ల: ఖమ్మంలో మున్నేరు వరద ఉధృతితో సర్వం కోల్పోయిన బాల్య మిత్రుడు గడ్డం నరసింహరావుకు గార్లలో 10వ తరగతి చదువుకున్న 1987–88 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ.23వేల విలువ చేసే సరుకులు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగేశ్వరరావు, చంద్రశేఖర్‌గౌడ్, హనుమంతు, రవిశంకర్, సాంబశివరావు పాల్గొన్నారు.

రూ.10వేల విరాళం అందజేత

మరిపెడ రూరల్: ఇటీవల భారీ వర్షాల కారణంగా మండలంలోని చిల్లంచర్ల హైస్కూల్ చెరువు నీటితో నిండిపోయింది. దీంతో పాఠశాలలోని రికార్డులు తడిసి ముద్దయ్యాయి. అదే గ్రామానికి చెందిన చిక్కాల సతీష్ తన తండ్రి సోమయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.10వేలు విరాళంగా అందజేశాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం మంద జయ, సందు వెంకన్న, అనంతుల రామ్మూర్తి, మల్లయ్య, కొంపెల్లి శ్రీను, మల్లయ్య, కవిత పాల్గొన్నారు.

ఎస్పీకి వినతి

మహబూబాబాద్ రూరల్: వరద బాధితుల సహాయార్థం తమ జీతంలో నుంచి ఒక రోజు వేతనం అందజేయాలని కోరుతూ హోంగార్డులు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో హోంగార్డులు జంపయ్య, ఎల్లగౌడ్, తిరుపతి, రవి, శంకరయ్య, వీరమల్లు పాల్గొన్నారు.

అటెండర్‌పై కోతుల దాడి

డోర్నకల్: స్థానిక కస్తూర్బా పాఠశాలలో అటెండర్‌గా పని చేస్తున్న రాజేశ్వరిపై శుక్రవారం కోతులు దాడి చేశాయి. వెంటనే ఆమెను పీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ప్రజలకు అందుబాటులో ఉండండి

● ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్

కురవి: డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు వరద బాధితులకు అందుబాటులో ఉండి అండగా ఉండాలని విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో కార్యకర్తలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో కార్యకర్తలు వ్యవసాయ, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వైద్య శాఖ, అధికారులను గ్రామాల్లోకి పిలిపించుకుని వరదల నష్టాన్ని అధికారులతో అంచనా వేయించుకోవాలని సూచించారు. అనంతరం మోద్గులగూడెంకు చెందిన వెంకన్న అనే బాధితుడికి సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్పు రవీందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, నాయకులు రాజేందర్‌కుమార్, మోహన్‌రావు, వీరభద్రం, వినయ్ పాల్గొన్నారు.



కురవి: కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కూలిన బ్రిడ్జి పునరుద్ధరణకు కృషి

మరిపెడ రూరల్: ఇటీవల భారీ వర్షాల కారణంగా మండలంలోని బాల్నిధర్మారం శివారు ఆకేరు వాగుపై కొట్టుకుపోయిన బ్రిడ్జిని ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండు జిల్లాల సరిహద్దు ప్రాంతాలలో బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయి రాకపోకలు నిలిచాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించిన ఈ బ్రిడ్జి ఇంత త్వరగా కూలిపోతుందని ఊహించలేదన్నారు. బ్రిడ్జి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పునరుద్ధరణకు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా ముంపునకు గురైన పంట పొలాలను సందర్శించారు. ఎమ్మెల్యే వెంట ఐలయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



మరిపెడ రూరల్: బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

రైతులకు ఆదుకుంటాం..

నర్సింహులపేట: వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్ములవంచ, జయపురం, బక్కతండా, దాసుతండా, రామన్నగూడెం, ముంగిమడుగు గ్రామాల్లో వర్షాలకు నష్టపోయిన పంటలు, దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, లింగారెడ్డి, రాజశేఖర్, సతీష్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గార్ల: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం గార్లలోని పీఏసీఎస్ కార్యాలయంలో మండలంలోని 62 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, ఎవరూ అధైర్య పడవద్దని సూచించారు. దెబ్బతిన్న పంటలను వ్యవసాయ అధికారులు సర్వే చేసి తుది నివేదికను కలెక్టర్లకు పంపించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, భూక్యా నాగేశ్వరరావు, రాంసింగ్, రాము గౌడ్, శ్రీనివాసరావు, ఎంపీడీఓ మంగమ్మ, ఏఓ కె రామారావు, ఎస్సై జీనత్‌కుమార్, డీటీ తహసీల్దార్ జర్పుల సుధాకర్ పాల్గొన్నారు. గార్లలోని 30 పడకల సీహెచ్‌సీ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించాలి సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

జాగ్రత్తలు తీసుకోవాలి

దంతాలపల్లి: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వీరన్న అన్నారు. మండలంలోని తూర్పుతండా గ్రామపంచాయతీలో గల రేఖ్యతండాను శుక్రవారం ఆయన సందర్శించారు. తూర్పుతండాలో నిర్వహించిన వైద్యశిబిరం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వివేక్‌రామ్, ఎంపీఓ అప్సర్‌పాషా,హెల్త్ అసిస్టెంట్ భీమనాయక్, చలపతిరావు, శారద పాల్గొన్నారు.

సేవే పరమావధిగా పనిచేయాలి

తొర్రూరు: జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సేవే పరమావధిగా పనిచేయాలని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, కోఆర్డినేటర్ నారాయణ, అనిల్‌కుమార్, సుధాకర్, మహేందర్ పాల్గొన్నారు.

బాలికల భద్రతే లక్ష్యం

మహబూబాబాద్ అర్బన్: బాలికల భద్రతే షీటీం లక్ష్యమని షీటీం ఎస్సై సునంద అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో నూతన చట్టాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలరాంనాయక్, షీటీం సిబ్బంది అరుణ, కిరణ్మయి పాల్గొన్నారు.

ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలి



బయ్యారం: వరిపంటను పరిశీలిస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. శుక్రవారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలు, మిర్చి, పత్తి పంటలను వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సందర్శించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పుల్లూరి దేవయ్య, రైతులు గంధసిరి నగేష్, కోడికంటి సతీష్, లింగయ్య పాల్గొన్నారు.

ఎకరానికి రూ.30వేలు ఇవ్వాలి

బయ్యారం: వరదలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.30వేల నష్టపరిహారంగా ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పార్టీ ప్రతినిధి బృందం పరిశీలించింది. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, నాయకులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేయాలి

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాలల్లో భారీ వర్షాలతో వరదల ప్రవాహంతో కొట్టుకుపోయిన రహదారులకు మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పెరుమాండ్ల తిలక్ బాబు, ఇస్సంపల్లి సైదులు, ఆలకుంట్ల సాయన్న, ఇరుగు అనిల్, బైస స్వామి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దెబ్బతిన్న రోడ్లను, ఇళ్లను వారు పరిశీలించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

దంతాలపల్లి: మండలంలోని దాట్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న చింతల రమేశ్ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్నాడు. శుక్రవారం పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాషా, కవిత, అనిత పాల్గొన్నారు.

హుస్సేన్‌నాయక్‌ను కలిసిన దైద వెంకన్న

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ పర్యటనకు వచ్చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌ను హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యావరణ పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేస్తూ వివిధ రంగాల్లో సేవలందిస్తున్న తనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తింపు ఇచ్చేలా కృషి చేయాలని కోరారు.

బాలకృష్టారెడ్డి మృతి తీరనిలోటు

నెహ్రూసెంటర్: తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి యువతరాన్ని ముందుకు నడిపిన ఉద్యమకారుడు జిట్టా బాలకృష్టారెడ్డి మరణం తీరని లోటని మానుకోట ఉద్యమకారుల జేఏసీ నాయకులు అన్నారు. శుక్రవారం బాలకృష్టారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కమ్మగాని కృష్ణమూర్తి, గంధసిరి వేణు, చిత్తారి సోమన్న, గండి వీరేందర్, నరేష్, కిరణ్, సాయి పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం..

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి ఎంపీపీఎస్ విద్యార్థులు శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, హరినాయక్, రామాచారి పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: మట్టి గణపతి విగ్రహాలతో విద్యార్థులు

మట్టి విగ్రహాల పంపిణీ

నెహ్రూసెంటర్: వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో జిల్లా కేంద్రంలో మట్టి గణపతి విగ్రహాలను మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్ హరిసింగ్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

బయ్యారం: ప్లాస్టిక్ రహిత మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణంను కాపాడుదామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరస్వామి అన్నారు. బయ్యారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మట్టివినాయకుడిని పూజించాలి అని నిర్వహించిన అవగాహన సమావేశంను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి

మట్టి విగ్రహాల తయారీ

కురవి: మండలంలోని సూదనపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం మట్టి వినాయకులను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దరావత్ వెంకన్న, ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, అంజద్‌పాషా పాల్గొన్నారు.

మట్టి వినాయకుడి ప్రతిమల పంపిణీ

కేసముద్రం: వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలో సరస్వతి జ్యువెల్లర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి ప్రతిమలను తహసీల్దార్ దామోదర్, ఎస్సై మురళీధర్‌రాజు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాస్కర్, నందయ్య, చంద్రశేఖర్, లక్ష్మయ్య, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

తక్షణ సాయం రూ.25వేలు అందించాలి

● ఎమ్మెల్సీ, మాజీమంత్రి సత్యవతిరాథోడ్

డోర్నకల్: డోర్నకల్ నియోజకవర్గంలో వరదతో ముంపునకు గురైన బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా రూ.25 అందించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ డిమాండ్ చేశారు. సీరోలు మండలంలోని దుబ్బగడ్డతండా, మోదుగ్గడ్డతండాలో శుక్రవారం ఆమె పర్యటించి వరదతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. ఇక్కడి సమస్యలపై కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. రెండు తండాల్లో సుమారు వంద కుటుంబాలకు వెయ్యి రూపాయల విలువైన నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాధితులకు రూ.25వేల తక్షణ సాయం మంజూరు చేసి రూ.6లక్షలతో పక్కా ఇళ్లు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు కొండపల్లి సీతారామిరెడ్డి, చేరెడ్డి భిక్షంరెడ్డి, కౌన్సిలర్ శరత్, నాయకులు మన్యు పాట్ని, వీరన్న, పాండునాయక్ పాల్గొన్నారు.



కూలిన ఇంటిని పరిశీలిస్తున్న సత్యవతిరాథోడ్

'వ్యతిరేక వ్యాఖ్యలను ఖండిస్తున్నాం'

నెహ్రూసెంటర్: తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వరదల కారణంగా ఒక రోజు వేతనాన్ని సీఎం సహాయ నిధికి ఇచ్చామని దీనికి వ్యతిరేకంగా డిప్యూటీ తహసీల్దార్ల సంఘం రాష్ట్రం అధ్యక్షుడు లచ్చిరెడ్డి వ్యతిరేక వ్యాఖ్యలను చేయడాన్ని ఖండిస్తున్నామని టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో కల్లెం వెంకట్ రెడ్డి, బలాష్టి రమేష్, ఆవునూరి రవి, షేక్ యాకుబ్, గణేష్, సోమన్న, హరినాయక్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చెరువులను పరిశీలించిన అధికారులు



చిన్నగూడూరు: భారీ వర్షాలకు మండలంలో వరద ముంపునకు తెగిపోయిన చెరువులను, కుంటలను ఇరిగేషన్ అధికారులు ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈ సమ్మిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. రూ.2కోట్ల నష్టం జరిగినట్లు తెలిపారు. అంచనా వ్యయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ పొట్టయ్య, క్వాలిటీ డీఈ లక్ష్మణ్ రావు ఉన్నారు.

పారదర్శకంగా పొందుపర్చాలి

నెల్లికుదురు: ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విద్యార్థుల సమాచారాన్ని పారదర్శకంగా పొందుపరచాలని మండల నోడల్ ఆఫీసర్ రాందాస్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్ హెచ్ఎంలకు సూచించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూడైస్‌పై వివిధ గ్రామాల హెచ్‌ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మృతిపై అధికారుల ఆరా

కొత్తగూడ: మండంలోని గాంధీనగర్‌లో డెంగీ లక్షణాలతో మృతి చెందిన మల్లెల విజయ్‌కుమార్ (35) మృతిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం ఆరా తీశారు. విజయ్ కుమార్ చికిత్స పొందిన ఆస్పత్రి రిపోర్టులను పరిశీలించారు. తెల్ల రక్తకణాలు తగ్గిపోయి మరణించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియాధికారి సుధీర్‌రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ గోపిచెంద్, పీహెచ్‌సీ వైద్యాధికారి శివప్రసాద్, సీహెచ్‌ఓ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

తొర్రూరు రూరల్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీఓ పూర్ణచందర్ కోరారు. మండలంలోని గుర్తూరు గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కార్యదర్శి అంజాద్‌అలీ, వైద్యాధికారి రూప, ఏఎన్‌ఎం సునీత పాల్గొన్నారు. మండలంలోని వెంకటాపురం, మాటేడు గ్రామాల్లో బాలవికాస సంస్థ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఆర్థికసాయం

కురవి: సీరోలు మండల కేంద్రంలో కిసాన్ పరివార్ సంస్థ టీమ్ సభ్యుడు కొండ రాము తల్లి కొండ కొమురమ్మ ఇటీవల మృతి చెందింది. ఈమేరకు కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్ శుక్రవారం మృతురాలి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

గూడూరు: మండలంలోని అయోధ్యపురం గ్రామానికి చెందిన కుడికాల సుశీల, ముత్యం లలిత, గుగులోతు రజితకు శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి అందించారు.

'పోషణ్ అభియాన్'

గంగారం: నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్‌లో భాగంగా మండల పరిధిలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తహసీల్దార్ రాము, ఎంపీడీఓ అప్పారావు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సీడీపీఓ విజయలక్ష్మీ, డాక్టర్ ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

దాడులను నియంత్రించాలి

గూడూరు: గ్రామాలలో విధులు నిర్వర్తిస్తూ సేవలందిస్తున్న జీపీ సిబ్బంది, కార్మికులపై కొంతమంది చేస్తున్న దాడులను అరికట్టాలని కార్యదర్శులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సమావేశమైన జీపీ ఉద్యోగులు గ్రామాల్లో జరుగుతున్న అవమానకర పరిస్థితులపై చర్చించారు. అనంతరం ఎంపీడీఓ వీరస్వామికి వినతిపత్రం అందించారు.

అంగన్‌వాడీలను ఆదుకోవాలి

మరిపెడ రూరల్: వరద ముంపునకు నష్టపోయిన అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి శుక్రవారం డిమాండ్ చేశారు.

పంటలను పరిశీలించిన ఏడీఏ

కురవి: సీరోలు మండలంలోని రేకుల తండా, తాళ్ల సంకీస గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వివిధ రకాల పంటలను ఏడీఏ విజయ్‌చందర్ శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి చాయారాజ్, ఏఈఓ రమేష్ పాల్గొన్నారు.

చేయూతనివ్వాలి

నెహ్రూసెంటర్: వరద బీభత్సం కారణంగా నిరాశ్రయులైన కుటుంబాలకు చేయూతనందించేందుకు ప్రతీ ఒక్కరు విరాళాలు అందజేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈనెల 9వ తేదీన విరాళాల సేకరణను చేపట్టామని తెలిపారు.

వరద బాధితులను ఆదుకోవాలి

కేసముద్రం: ఇటీవల కురిసిన భారీవర్షాలతో నష్టపోయిన వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకుడు బట్టు వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు.

ప్రజాస్వామ్య పద్ధతిలో పాఠశాల లీడర్ ఎన్నిక

కొత్తగూడ: జిల్లా పరిషత్ సెండరీ పాఠశాలలో శుక్రవారం స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నిక కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబయ్య, కోటేశ్వర్, రమేష్, శ్యామల పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడికి సన్మానం



గార్ల: రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన బి.మహేష్‌కుమార్ గౌడ్‌ను గార్లకు చెందిన టీపీసీసీ సభ్యుడు ఎడ్ల శ్రీరాంయాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



డోర్నకల్: దుస్తులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మరిపెడ రూరల్: సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



మహబూబాబాద్ రూరల్: నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న జడ్జి సురేష్

డోర్నకల్: మండలంలోని దుబ్బగడ్డతండాలో వరదతో సర్వం కోల్పోయిన బాధితుల పరిస్థితిని గమనించి డోర్నకల్ బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు చలించారు. బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్, డోర్నకల్ లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వక్కంతుల అప్పారావు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరద బాధితులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్సరాబేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద బాధితులకు చేయూత

మరిపెడ రూరల్: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని విద్య హెర్బ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఉల్లెపల్లి గ్రామానికి చెందిన సమారు 150 మంది వరద బాధితులకు ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ చేతుల మీదుగా శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అదేవిధంగా 'ఎంబీ రైతు నేస్తం' య్యూటూబ్ చానెల్ వారు బిచ్చునాయక్, ఆనంద్‌నాయక్, భాషానాయక్ సుమారు రూ.80వేల విలువైన సరుకులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరేష్‌రెడ్డి, యుగేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, ఐలయ్య, నర్సింహారెడ్డి, వెంకన్న, సురేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: భారీ వర్షాలతో నష్టపోయిన వరద బాధితులకు అండగా నిలిచి ఆదుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి సి.సురేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శుక్రవారం వరద బాధితులను నిత్యావసరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, ఘనపురపు అంజయ్య, సుభాషిణి, చిలకమారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

కేసముద్రం: మండల కేంద్రంలో వరద బాధితులకు కేసముద్రంస్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీశ్‌నాయక్ ఆధ్వర్యాన 30కుటుంబాలకు, ఒక్కొక్కరికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో శివకుమార్, బుద్దా నాయక్, రఫీ, సత్యనారాయణ పాల్గొన్నారు.



కేసముద్రం: బియ్యం పంపిణీ చేస్తున్న హరీశ్‌నాయక్

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..

నెల్లికుదురు: మండలంలోని రావిరాల గ్రామంలో వరద బాదితులు 140 కుటుంబాలకు శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, డీఐఓ మధార్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి



మట్టి విగ్రహ వినాయకులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మహబూబాబాద్ అర్బన్: పర్యావరణాన్ని కాపాడుకునేందుకు మట్టి విగ్రహ వినాయకులను పూజించాలని ఏకశిల ఏంజిల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రమేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు.